రామోజీరావు మృతి తీరని లోటు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : పత్రికా రంగంలో కురువృద్ధుడు ఈనాడు పత్రిక అధినేత రామోజీరావు మరణం యావత్ తెలుగు ప్రజ లందరు దిగ్భ్రాంతికి గురయ్యారు అని, ఆయన మరణం తెలుగు ప్రజలుకు తీరని లోటు అని 86 వార్డు కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు అన్నారు. 86 వార్డు కార్యకర్తలు నాయ కులుతో కలిసి రామోజీరావు చిత్రపటానికి పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో కర్రి ఈశ్వర రావు, రాజాన నాయుడు, శ్రీరామ్మూర్తి, శంకర్రావు, రాము, బసవరాజు, తుంపాల శ్రీను, కుమార్, రమేష్, ములికీ శ్రీను, బాలకృష్ణ, జగారపు లక్ష్మి పాల్గొన్నారు.

గెలుపు గుర్రం గంటా...విజయం అతని సొంతం

విశాలాంధ్ర - అనందపురం : రాజకీయ రణరంగంలో బరిలో గంటా శ్రీనివాసరావు పోటీకి నిలుచున్నాడంటే ప్రత్యర్థులకి గుండె గుబులే అవతల వ్యక్తి ఎవరైనా సరే ఓటమిని రుచి చూపిస్తాడు 2024 సార్వత్రిక ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గం నుండి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసి 92, 401 అత్యధిక ఓట్లతో రాష్ట్ర స్థాయిలో 2వ మెజార్టీ విజయాన్ని సాధించారు అయితే గంటా ముందు నుండే అత్యధిక మెజార్టీతో గెలుస్తామని ముందు గానే జోస్యం చెప్పేసారు. మరలా ఇది భీమిలిలో ఆయనకి రెండవసారి ఇప్పటి వరకు భీమిలి అసెంబ్లీ సెగ్మెంట్లో ఏ ఒక్క అభ్యర్థి కూడా 90వేలు పైన మెజార్టీతో గెలవలేదు కానీ గంటా శ్రీనివాసరావు అలవోకగా విజయాన్ని సాధించారు. ఇంతటి విజయాన్ని సాధించిన శ్రీనివాసరావుకు మంత్రివర్గంలో చోటు లభిస్తుందా లభిస్తే ఏ పదవి వరిస్తుందో 2 సార్లు మంత్రిగా పనిచేసిన అపార అనుభవం ఉన్న గంటా అందరికీ సుపరిచితుడే, రేపు 12వ తారీకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు జరుగు ప్రమాణ స్వీకారంలో మంత్రి వర్గం నుంచి ప్రమాణం చేస్తారా చేస్తే ఏ పదవి ఇస్తారో అధినేత చంద్రబాబు ఆలోచనలు మేరకు మంత్రి వర్గంలో చోటు లభిస్తుందని ధీమాగా అయితే ఉన్నారు. అలాగైతే మంత్రివర్గంలో గంటాకు తప్పకుండా చోటు లభిస్తుందని కేడర్ అయితే బలంగా నమ్ముతుంది మంత్రిగా పనిచేసే అనుభవం క్యాడర్ ఇవన్నీ కూడా శ్రీనివాసరావు కలిసి వచ్చే అంశాలే, శ్రీనివాసరావుకు నియోజవర్గంలో ముందున్న సవాళ్లు పొంద్రంకి బ్రిడ్జి, బీచ్ లైన్ కారిడార్, ఇంకా కొన్ని ముఖ్యమైన పనులు అయితే ఉన్నాయి. శాసనసభ్యులుగా భీమిలి నియోజక వర్గాన్ని ఎంత మేర అభివృద్ధి చేస్తారో వేచి చూడాలి.

పక్షవాత పునరావాస కేంద్రం

విశాలాంధ్ర - ఆనందపురం : ప్రముఖ న్యూరో వైద్యులు విజయ హాస్పిటల్ అధినేత డాక్టర్ బి సునీల్ కుమార్ పీఎం పాలెం వైయస్సార్ స్టేడియం ఎదురుగా ఆంధ్రప్రదేశ్ లోనే మొట్టమొదటి సారిగా పక్షవాత పునరావాస కేంద్రం త్వరలోనే ప్రారంభిస్తున్నారు. ఈ సందర్భంగా ఆనందపురం మండల గ్రామీణ వైద్యుల కు వైద్య విజ్ఞాన సదస్సును నిర్వహించారు ఈ సదస్సులో డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ మెదడుకు సంబంధించి వ్యాధులు ఎలా సంభవిస్తాయి వాటిని ఎలా నిర్మూలించాలి, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో పక్షవాత పునరావాస కేంద్రంబ్రోచర్లను విడుదల చేశారు ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు జంగం జోషి, కారుణ్య క్యాన్సర్ ఫౌండేషన్ కార్యదర్శి. కోన. ప్రకాష్, జిల్లా కార్యదర్శి కేఎస్ రావు, గ్రామీణ వైద్యుల ఆనందపురం మండల అధ్యక్షులు పోతిరెడ్డి సుధాకర్ రెడ్డి, కార్యదర్శి నాగేశ్వరరావు, జోనల్ కోశాధికారి పచ్చిపులుసు కనకారావు, రామకోటేశ్వరరావు, ప్రచార కార్యదర్శి పడాల. వినోద్, కాంచన, భవాని, పెద్ద సంఖ్యలో మండల గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

బీచ్‌లో బాలికను కాపాడిన లైఫ్ గార్డులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో మునిగిపోతున్న బాలికను జీవీఎంసీ లైఫ్ గార్డులు రక్షించారని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జీవీఎంసీ పరిధిలోని రామ నగరకు చెందిన సుధా అనే 16 సంవత్సరాల బాలిక ఆర్కే బీచ్‌లో ఆటవిడుపుగా స్నానానికి దిగి అలల తాకిడికి లోపలికి వెళ్ళిపోతున్న బాలికను గమనించిన జీవీఎంసీ లైఫ్ గార్డులు ఆనంద్, వాసు, అచ్చన్నలు రక్షించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారని తెలిపారు. విశాఖ నగరానికి సందర్శకులు, విహారయాత్రికులు, నగర ప్రజలు విశాఖ తీర అందాలను తిలకించేందుకు నిత్యం సముద్రతీరానికి వస్తూ ఉంటారని, సముద్రంలో ప్రమాదాలకు గురికాకూడదని జీవీఎంసీ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి నప్పటికీ సందర్శకులు బీచ్ లలో స్నానానికి దిగి లోతట్టు ప్రాంతాలకు వెళ్లి ప్రమాదాలకు గురవుతున్నారని, ఎవరూ కూడా సముద్ర తీర ప్రాంతం వెంబడి బీచ్ లలో స్నానాలకు వెళ్ళి తమ ప్రాణాలకు అపాయం కలిగించుకోరాదని కమిషనర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

సమస్య క్లిష్టమైనది కాదు...అధికారులకి చిత్తశుద్ధి లేదు

విశాలాంధ్ర - గోపాలపట్నం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ.వరాహలక్ష్మీనృసింహ దేవస్థానం భూములు అన్యాక్రాంత మైపోయాయని అధికారులు పదే పదే అంటున్నారు. కానీ అక్రమణలు నిజంగా జరిగితే అప్పుడు అధి కారులు ఎందుకు పట్టించుకో లేదు? పంచగ్రామాల్లో ఏ నిర్మా ణాలను అయితే అక్రమ కట్టడాలు అని అధికారులు అంటున్నారో వాటికి అనుమతులు ఇచ్చింది అధికారులే కదా..! విద్యుత్ కనెక్షన్లు, ఆస్తి పన్ను, ఇంటిపన్ను ఇలా అన్ని అధికారులే ఇచ్చారు. దేవస్థానం భూముల్లో నిర్మిస్తే...వాటికి ఇన్ని అనుమతులు ఎలా ఇచ్చారు...?" అని పంచగ్రామాల్లో ఒకటైన పురుషోత్తమపురానికి చెందినవారు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడి ప్రజలు తమకు వ్యవసాయ భూమి ఉందని చెబుతున్నారు. అవి దేవాదాయ భూములు అని చెబుతున్న ప్రభుత్వం వద్ద అవసరమైన డాక్యుమెంట్లు లేవని వారంటున్నారు. ప్రభుత్వం వద్ద ఉన్న డాక్యుమెంట్లలో చాలా తప్పులున్నాయని, ఒక దానిలో ఇనాం భూమిని, మరోక రిపోర్టులో కాదని ఇలా ఒక్కో అధికారి ఒక్కో రిపోర్ట్ ఇవ్వడమే ఈ పంచగ్రామాల సమస్యకి ప్రధాన కారణమన్నది వారి వాదన. సాధారణ ప్రజల వద్ద గిల్ మెన్ సర్వే రికార్డుల నుంచి ఇప్పటి వరకు ఉన్న అనేక డాక్యుమెంట్లు ఉంటే...అధికారుల వద్ద లేవనడం సమస్య పట్ల వారి చిత్తశుద్ధిని చూపుతోందని వారు విమర్శిస్తున్నారు. ముందుగా 1996లో ఇచ్చిన రైత్వారీ పట్టాలు రద్దు చేసి, కోర్టులో ప్రభుత్వం తరపున సమస్య పరిష్కారానికి కౌంటర్ వేయాలని న్యాయ నిపుణులు సూచిస్తున్నారు.

ఎమ్మెల్యే వంశీకృష్ణకు అభినందనల వెల్లువ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టర్ : విశాఖ దక్షిణ నియోజకవర్గం లో భారీ మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే, జనసేన జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్‌కు అభినందనలు వెలువెత్తాయి. ఆదివారం ఉదయం శివాజీ పాలెం లోని పార్టీ కార్యాలయంలో పెద్ద ఎత్తున పార్టీ వర్గాలు వివిధ సంఘాల నేతలు పెద్ద ఎత్తున తరలి వచ్చి పుష్పగుచ్ఛాలు అందజేసి దుశ్శాలువతో సత్కరించారు.ఆర్టీసీ మజ్దూర్ యూనియన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు, కనకమహాలక్ష్మి దేవస్థానం ఈవో ,సత్యనారాయణ స్వామి దేవస్థానం ఈవో, గ్రామ సంఘాల పెద్దలు, వార్డ్ కమిటీల నాయకులు, మొదలైన వారు వంశీకృష్ణ ను అభినందించిన వారిలో ఉన్నారు. జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, వివిధ సంఘాల నేతలు , ఉంగుటూరు ఎమ్మెల్యే వంశీ ని ఘనంగా సత్కరించారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఫోటోలు దిగేందుకు ఉత్సాహంగా చూపించారులి.

బంగారమ్మతల్లి జాతర మహోత్సవంలో పాల్గొన్న వంశీకృష్ణ

తూర్పు నియోజకవర్గం 28వ పరిధిలో గల బంగారమ్మ తల్లి పండుగ మహోత్సవంలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు , భక్తులు పాల్గొన్నారు.

జనసేన విజయోత్సవ సంబరాలు

విశాలాంధ్ర - సాగర్‌నగర్ : ఆంధ్రరాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో పిఠాపురం నుండి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు అత్యధిక మెజారిటీ తో ఘనవిజయం సాధించటం జనసేన పార్టీ పోటీచేసిన 21 కి 21 స్థానాల్లో నూటికినూరు శాతం విజయాన్ని నమోదు చేసుకున్నందుకుగాను మన భీమిలి లో గంటా శ్రీనివాస్ గారిని, ఎంపీ శ్రీభరత్ గారిని బారి మెజార్టీతో గెలిపించుకున్నందుకు మరియు జనసేన - టిడిపి - బీజేపి కూటమి అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో గెలుపొంది, అరాచక పాలనను అంతం చేసి కూటమి ప్రభుత్వాన్ని స్థాపిస్తున్న సంధర్భంగా భీమిలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జ్ పంచకర్ల సందీప్ గారి ఆధ్వర్యంలో జనసేన పార్టీ భీమిలి నియోజక వర్గం బూత్ కన్వీనర్ శాఖరి శ్రీనివాస్ గారి అధ్యక్షతన విజయోత్సవ కేక్ కటింగ్ కార్యక్రమం ఎండాడ జనసేన భీమిలి నియోజక వర్గం కార్యాలయం నందు నిర్వహించటం జరిగింది. సందీప్ గారు మాట్లాడుతూ కూటమి అభ్యర్థుల విజయంలో జనసైనికులు వీరమహిళలు నాయకులు కీలక పోషించారని భవిష్య తులో అందరికి తగిన గుర్తింపు ఉంటు ందని తెలియజేశారు శాఖరి శ్రీనివాస్ గారు మాట్లడుతూ కూటమి ఈ విజయంలో నిస్వార్థంగా పనిచేసిన జనసైనికులకు ధన్య వాధములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ బివి కృష్ణయ్యగారు, వార్డ్/మండల అధ్యక్షులు, జనసేన నాయకులు జనసైనికులు వీరమహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నరేంద్ర మోడీ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు

రాజకీయ విశ్లేషకురాలు డా.ఊహ మహంతి

విశాలాంధ్ర - సాగర్ నగర్ : విశాఖపట్నానికి చెందిన భాజపా నాయకులు సామాజిక, రాజకీయ విశ్లేషకురాలు డా. ఊహ మహంతి, నేడు భారత ప్రధానిగా మూడవ సారి ప్రమాణం స్వీకారం చేస్తున్న శ్రీ నరేంద్ర మోడీ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డా. ఊహ మహంతి మాట్లాడుతూ, "ప్రధాని మోడీ నాయ కత్వంలో దేశం బలమైన ఆర్థిక వ్యవస్థ, సుస్థిర భద్రత, మరియు అంతర్జాతీయంగా మరింత సమర్థవంతమైన ప్రతిష్టను సాధించిందని" పేర్కొన్నారు. నరేంద్ర మోడీ గారు ప్రగతిశీల కార్యక్రమాలు, సంస్కరణలు, మరియు స్వయం సమృద్ధి లక్ష్యాలతో దేశాన్ని ముందుకు నడిపించారని, ఆ నాయకత్వం మరింతగా బలపడాలని ఆకాంక్షించారు. మా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు ప్రధాని గారి ప్రణాళికలు విధానాలకు మద్దతు అందించాలని" అభిలషించారు. "రాక్షస పాలన నుండి విముక్తి పొందిన మా రాష్ట్రం, సుస్థిర తఅభివృద్ధి కోసం కేంద్రం నుండి మద్దతు ఆశిస్తున్నది" అని డా. ఊహ మహంతి అన్నారు. ముఖ్యంగా, డా. ఊహ మహంతి మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ ప్రవేశపెట్టిన ప్రత్యేక పథకాలు మరియు మిషన్లు, వివిధ సామాజిక మరియు ఆర్థిక రంగాల్లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సహాయపడతాయని అభిప్రాయపడ్డారు. ఆమె ఆశాభావం వ్యక్తం చేస్తూ, "మోడీ గారి శక్తివంతమైన నాయకత్వం కింద, దేశమంతా సుసంపన్నతతో పాటు సామరస్యాన్ని కూడా సాధించగలుగుతుందని" అన్నారు.

మంచి నీటి బోర్లను ప్రారంభించిన కార్పొరేటర్ శ్రీమతి పులి లక్ష్మిబాయి, వెంకట రమణా రెడ్డి

విశాలాంధ్ర - పెదగంట్యాడ : గాజువాక నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీ పల్లా శ్రీనివాసరావు గారి ఆదేశాలతో వేసవిలో ప్రజలు మంచి నీటి సమస్యలు ఎదుర్కో కుండా 75వ వార్డులో నెల్లి ముక్కు, శీకువాణిపాలెం, మొల్లివానిపాలెం, నీలాపు వీధి, దొమ్మేటి వీధులలో వేయించిన బోర్లను ఈ రోజు 75వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భములో ఆమె మాట్లాడుతూ శాసన సభ్యుల వారి సహకారముతో జివిఎంసి లోనే ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దడానికి తన శక్తి మేరకు కృషి చేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి 75వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు నమ్మి అప్పారావు, దొమ్మేటి పెరుమాళ్, జనసేన అధ్యక్షులు కోన చిన అప్పారావు, బీజేపీ అద్యక్షులు గోందేసి గురప్ప కూటమి నాయకులు శ్రీమునిరి శ్రీనివాస రావు,ములకలపల్లి పెంటయ్య,నంబారు పైడయ్య, న0బారు సింహాద్రి,పులి శ్రీరామ రెడ్డి, నీలాపు అప్పల రెడ్డి బస అప్పల రెడ్డి బొంగు రాజు,కిల్లాన ముసలయ్య, కణితి సన్యాసమ్మ , లక్ష్మి దాసరి జ్యోతి రెడ్డి, నీలాపు శ్రీనివాస రెడ్డి, అంజూరి దీపక్, నామాల శ్రీకాంత్, యల్లబిల్లి గోవింద్ దొమ్మేటి సోము నాయుడు, మొల్లి సోము నాయుడు గోందేసి పెంటయ్య రెడ్డి, పులి అప్పల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

12 న రామోజీ సంతాప సభ

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఈ నాడు గ్రూప్ ల ఆధిప తి స్ఫూర్తి దాత ఇటు పత్రి కా రంగానికి అటు సినిమా రంగానికి ఎనలేని కీర్తిని తెచ్చిన రామోజి రావు గారికి ఘన నివాళి తెలి పెందుకు ప్రత్యేక సమావేశాన్ని ఈ నెల 12.న బుధవారం సాయంత్ర ము ఆరు గంటలకు విశాఖ పౌర గ్రంధాలయం లో వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కార్రక్మంలో భాగంగా రామో జి నిర్మాత గా పలు జాతీయ రాష్ట్ర అవార్డ్ లు పొంది. సింగీతం శ్రీనివాసరావు గారి దర్శక త్వంలో రూపుదిద్దు కున్న మయూరి తెలుగు సినిమాను ప్రదర్శిస్తున్నారు .ఈ ఉచిత ప్రదర్శన కు అందరూ హాజరై. రామోజికి నివాళులు అర్పించా లని వైజాగ్ ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి నరవ ప్రకాశ రావు కోరారు.

ఘనంగా వైసీపీ నేత దాడి నూకరాజు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పెందుర్తి : జీవిఎంసీ 88 వార్డు వైఎస్ఆర్సిపి వార్డు అధ్యక్షుడు దాడి నూకరాజు పుట్టినరోజు వేడుకలు కోటనరవ గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. డిఎన్ యువసేన ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో వైసిపి శ్రేణులు భారీగా పాల్గొని నూకరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జెసారు. అభిమానులు, పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసిన నూకరాజు అందరినీ ఆప్యాయంగా పలకరించారు. దాడి నూకరాజు పుట్టినరోజు సందర్భంగా కే. నారాయణరెడ్డి, వీరు నాయుడు, మడక నరసింగరావు, బీశెట్టిప్రసాద్, ఆడారి కన్నంనాయుడు, డైరీ సత్యనారాయణ తదితరులు ప్రజలకు పూల మొక్కలు పంపిణీచేసారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది పేదలకు చీరలు పంపిణీ చేశారు. అలాగే రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య, రక్తదాన శిబిరాలు నిర్వహించగా, సుమారు వంద మంది యువకులు బ్లడ్ డొనేట్ చేసారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆళ్ల పైడిరాజు, మల్ల రమణ, సోమినాయుడు, కొండబాబు, సత్తిబాబు, మడక నరసరావు, కాండ్రేగుల వీరు నాయుడు, సిహెచ్ రాజు, ఆధనగిరి మురళి తదితరులు పాల్గొన్నారు.

పల్లా శ్రీనివాసరావుకు అభినందన

విశాలాంధ్ర - గాజువాక : గాజువాక అసెంబ్లీ నియోజక వర్గం నుండి తెలుగు దేశం అభ్యర్థిగా రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలు పొందిన పల్లా శ్రీనివాస రావును సంఘ సేవకులు ఎస్. కే.భాషా, లక్ష్మి సన్యాసిరావు చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఆళ్ళ సతీష్ బాబులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. నియోజకవర్గంలో అన్ని వర్గాల నుండి అత్యంత ఆదరణ పొందిన పల్లా శ్రీనివాసరావుకు మంత్రి పదవి దక్కాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కె.పి.రావు, పి.రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

2047 నాటికి వికసిత్ భారత్ మోడీ సంకల్పం

బిజెపి కన్వీనర్ గొర్లె రాము నాయుడు

విశాలాంధ్ర- పెందుర్తి : 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ దేశాన్ని తీర్చిదిద్దడమే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యం అని భారతీయ జనతా పార్టీ పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రాము నాయుడు అన్నారు మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ ఢిల్లీలో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పెందుర్తి కూడలిలో బిజెపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. కన్వీనర్ గొర్లె రాము నాయుడు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తాండ్ర పాపారాయ కళ్యాణమండపం నుండి కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. మోడీ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ సందర్భంగా రామునాయుడు మాట్లాడుతూ కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన ఏకైక నాయకుడు నరేంద్ర మోడీ మాత్రమేనని బిజెపి పట్ల ప్రజలకు ఉన్న నమ్మకానికి అదే నిదర్శనం అని పేర్కొన్నారు. రాజకీయాల కన్నా దేశాభివృద్ధి బిజెపికి ముఖ్యమని, అదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ ప్రపంచంలో అతిపెద్ద మూడో ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. అనకాపల్లి ఎంపీగా సీఎం రమేష్ నాయుడు, పెందుర్తి ఎమ్మెల్యేగా పంచకర్ల రమేష్ బాబు పాలనలో పెందుర్తి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని రామనాయుడు స్పష్టం చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కమ్మెళ్ల రాజు లాలం అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నా పత్రాల తయారీలో అత్యంత జాగ్రత్త వహించాలి

విశాలాంధ్ర - మల్కాపురం : స్వయం ప్రతిపత్తి కళాశాలల్లో పరీక్షలను ఆ కళాశాలలే నిర్వహిస్తాయి కాబట్టి ప్రశ్నా పత్రాల తయారీలో అత్యంత జాగ్రత్త వహించాలని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య మండలి అకడమిక్ ఆఫీసర్ డాక్టర్ శ్రీరంగం మాథ్యూ అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో స్వయం ప్రతిపత్తి పై నిర్వహిస్తున్న రెండు రోజుల వర్క్ షాపు ముగింపు సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ- పరీక్షా పత్రాల తయారీ మరియు ఫలితాల ప్రకటన అత్యంత పారదర్శకంగా ఉండాలని అన్నారు. మూల్యాంకనం ఉన్నత విద్యలో అత్యంత కీలకమైన విషయం అని అన్నారు. సెమిస్టర్ పరీక్షల నిర్వహణ గురించి, అంతర్గత మార్కుల నిర్ధారణ గురించి, నిరంతర మూల్యాంకన విధానాలను గురించి ఆయన సవివరంగా తెలియజేశారు. మారుతున్న కాలంతో పాటు బోధనా పద్ధతులు కూడా మారాలని, విద్యార్థుల్లో సృజనాత్మకతను బయటకు తీసే బోధనా పద్ధతులను ఉపయోగించి తరగతి గదిని క్రియాశీలకంగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అధ్యక్షత వహించారు.అనంతరం డాక్టర్ శ్రీరంగం మాథ్యూ ను ఘనంగా సత్కరించారు.వర్క్ షాప్‌లో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడల భాగస్వామ్యంతో ఎన్నో విధాల మేలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ప్రతి ఒక్కరి జీవితంలో క్రీడలు భాగస్వామం కావాలని విశాఖపట్నం రేంజ్ పోలీస్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ (డి ఐ జి) విశాల్ గున్ని అన్నారు. ఆదివారం బిఎం సిసి బిగ్ మ్యాన్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో బిగ్ మ్యాన్ క్రికెట్ లీగ్ ప్రారంభ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ హెూదాల్లో నిరంతరం సమాజాభివృద్ధికి పాటుపడుతున్న వారంతా తిరిగి క్రీడల ఆడడం ఆనందకరమన్నారు. క్రీడల ద్వారా మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండొచ్చు అన్నారు. క్రీడల ఆడేందుకు వయసు అర్థం కాకూడదన్నారు. చార్టెడ్ అకౌంట్లు, రోటరీ క్లబ్, ఇతర రంగాలు చెందిన వ్యక్తులు క్రికెట్ ఆడడం ఆనందకరమన్నారు. బిగ్ మ్యాన్ క్లబ్ అధ్యక్షులు సీఏ తేజ ఎస్ ఎస్ ఆర్, కార్యదర్శి డాక్టర్ సప్ప నరేష్ మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడితో ఉండే తమకు ఇటువంటి క్రీడల ద్వారా ఉపశమనం కలుగుతుందని తెలిపారు. నేటి నుంచి జూలై 28 వరకు ప్రతి ఆదివారం రైల్వేస్ గ్రౌండ్స్ వేదికగా జరుగుతాయి అన్నారు. తొలి సీజన్ అనంతరం అందర్నీ కలుపుకుని భవిష్యత్తులో సామాజిక, చైతన్య అభివృద్ధికి చేయూతను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిగ్ మ్యాన్ క్రికెట్ లీగ్ చైర్మన్ డిఎన్ఆర్, క్లబ్ సభ్యులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, క్రీడాకారులు పాల్గొన్నారు

విద్యార్థుల్లో పోటీతత్వమే ఉన్నత శిఖరాలకు చేర్చుతుంది

విశాలాంధ్ర - పీఎం పాలెం : విద్యార్థుల్లో వ్యక్తిత్వం ముందు పోటీలు తర్వాత అనే నినాదమే మమ్మల్ని ముందుకు తీసుకెళ్తుందనీ సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా.సీతా మూర్తి అన్నారు. జీవీఎంసీ ఆరో వార్డు పరిధి కొమ్మాది విలేజి సమీపంలో సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ఐదోవ బ్రాంచ్ ఆదివారం నాడు ఘనంగా ప్రారంభమైంది.ముందుగా సిల్వర్ వర్బ్స మేనేజింగ్ డైరెక్టర్ ధనుంజయ్ రావు మాట్లాడుతూ సిల్వర్ వర్బ్స ఇంటర్నేషనల్ స్కూల్స్ సంస్థ 22 సంవత్సరాలు సుదీర్ఘకాలం నుండి నడుస్తుందని ఆయన పేర్కొన్నారు. 22 మందితో మొదలైన మా సంస్థ నేడు పది వేల మంది విద్యార్థులతో దిగ్విజయంగా ముందుకు వెళుతుందని తెలిపారు.మా స్కూల్స్ విద్యార్థులకు నేర్పిస్తున్న కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా బాగున్నాయని విద్యార్థులు తల్లిదండ్రుల నుండి మాకు మంచి స్పందన లభిస్తుందని తెలిపారు.సిల్వర్ వోక్స్ ఇంటర్నేషనల్ స్కూల్స్ డైరెక్టర్ సీతా మూర్తి మాట్లాడుతూ 22 సంవత్సరాల నుండి మా స్కూల్స్ విజయవంతంగా నడుపుతున్నమని అన్నారు. 2005 నుండి డైరెక్టర్గా బాధ్యతలు నిర్వహిస్తున్నానని ఆమె తెలిపారు. మా స్కూల్స్ చదువుతున్న విద్యార్థులలో వ్యక్తిత్వం ముందు పోటీలు తర్వాత అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. విశాఖలో 2017లో సిల్వర్ వోక్స్ బ్రాంచ్ మొదలుపెట్టామని అన్నారు. విశాఖ ప్రజలు మా సంస్థని చాలా బాగా ఆదరించారని తెలిపారు. గడిచిన ఏడు సంవత్సరాల లో అక్కడ పూర్తిస్థాయిలో అడ్మిషన్లు పూర్తి అవడంతో మిగతా వారికి కూడా అవకాశం కల్పించాలని ఉద్దేశంతో నేడు కొమ్మాదిలో మా ఐదవ బ్రాంచ్ ని అత్యంత విశాలమైన నాణ్యత ప్రమాణాలతో కూడిన అన్ని వసతులతో సిల్వర్ వోక్స్ ఇంటర్నేషనల్ స్కూల్ బ్రాంచ్ ని ప్రారంభించామని అన్నారు. ఇక్కడ చదువుతున్న పిల్లలలో ఒకరిపై ఒకరికి గౌరవ మర్యాదలు నేర్పిస్తున్నామని అవే ఒక క్రమశిక్షణగా సమస్త కు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తున్నాయని అన్నారు. ఇక్కడ ప్రారంభమైన స్కూల్లో ఇంటర్నేషనల్ ప్రమాణాలతో కూడిన చదువు అదేవిధంగా ఏడు నుండి పదవ తరగతి వరకు సిబిఎస్సి కోర్సులు అందిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్స్ డైరెక్టర్లు శ్రీనివాసరావు, కార్తీక్ ,ప్రిన్సిపాల్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.